వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 07 మార్చి 2024

## అత్తిరాలలో మహా శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

### పరిశీలించిన ఆర్‌డిఓ మోహనరావు





**రాజంపేట అర్బన్ మార్చి 6, ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన అత్తిరాల త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్‌డిఓ పి. మోహన్‌రావు పేర్కొన్నారు. బుధవారం డిఎస్‌పి చైతన్యతో కలిసి ఆర్‌డిఓ అత్తిరాలను పరిశీలించారు. బారికేడ్లు పక్కాగా ఉండాలని చెప్పారు. ఆలయ గాలిగోపురంలో బారికేడ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఆలయం లోపల భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రథాన్ని, రథం తిరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. దేవాదాయ శాఖ ఆలయ పాలకమండలి చైర్మన్ సుబ్బారెడ్డితో చర్చించారు. గర్భగుడి వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఇన్బానాథన్, సిఐ మంజూనాథరెడ్డి, ఆర్ఐ రాజేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు, మార్చి 06, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలం నంగనూరుపల్లె గ్రామంలో కోటి 20లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయ భవణం, మహిళా డైరీ సహకార సంఘం భవణం, రైతు భరోసా కేంద్ర భవనం, వైయస్సార్ విలేజ్ క్లీనిక్ కేంద్ర భవణాలను, రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపాన్ని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పూర్తిగా నమ్మిన ప్రభుత్వం తమ ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాలలో కావలసిన మౌళిక వసతులను పూర్తిగా అభివృద్ధి చేస్తున్నా మన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 30లక్షలతో గ్రామంలోని కళ్యాణ మండ పానికి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్‌యాదవ్, సర్పంచ్ చావలి లక్ష్మిదేవి, ఎంపీటీసీ సంధ్య, షావలి వెంకటరమణ, నడిపి గుర్రప్ప, మేలక శ్రీనివాసులు, ఆర్బీకే స్థల దాత కృష్టిపాటి మచ్చంద్రనాద్, సచివాలయం స్థలదాత బైరగాని నాగమణి, ఆగోలుశివయ్య, బత్తల నాగయ్య, తాటి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి గెలిపించండి

### పాలేటమ్మ సాక్షిగా మీ రుణం తీర్చుకుంటా

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి





**చిన్నమండెం, మార్చి 6(ప్రభాతవార్త):**

రాయచోటి నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఓటు వేసి ఆశీర్వదించండి.. పాలేటమ్మ సాక్షిగా మీ రుణం తీర్చుకుంటానని రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయి నుండి ప్రతి ఒక్క కుటుంబాన్ని పలుకరిస్తూ ప్రజలలోకి వెళ్లి ఈ ప్రజా వ్యతిరేక పాలనలో ప్రజలు పడిన కష్టాలను వివరిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు, టీడీపీ గెలుపు యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ముందుకు సాగుతామని తెలిపారు. గత 40 సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తున్న చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పాలేటమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీర్వాదంతో మండిపల్లి దంపతులు ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఎన్నికల సమయం తక్కువగా ఉన్నందున బేధాభిప్రాయాలు పక్కన పెట్టి టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ తెలుగుదేశం పార్టీ ప్రచార రథాలను జెండా ఊపి ప్రారం భించారు. మండిపల్లి దంపతులకు గ్రామస్తులు బ్రహ్మారథం పట్టారు. తెలుగింటి ఆడపడుచులు హారతులు పెట్టి ఆశీర్వదించాయి. రాబోవు ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామంటూ మండిపల్లి అభిమానులు డంఖా మోగించారు.

# రైతులకు అండగా నిలుస్తోన్న ప్రభుత్వం

### కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**రాయచోటి, మార్చి 6, ప్రభాత వార్త**



ఎండకన వానకన ఆరుగాలం శ్రమిస్తున్న రైతుల శ్రేయస్సుకు, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. 2023 ఖరీఫ్‌లలో వర్షాభావం (కరువు) డిసెంబర్‌లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన వ్యవసాయ, ఉద్యానవన రైతన్నల ఖాతాలలో బుధవార తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వర్చువల్‌గా బటన్ నొక్కి ఇన్‌పుట్ సబ్సిడీని జమ చేశారు. కార్యక్రమానికి రాయచోటి కలెక్టర్ నుండి కలెక్టర్ అభిషిక్త్, శాసన సభ వ్యవహారాల సమన్వయ కమిటి సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జకియాఖానం, జిల్లా వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని మొత్తం 1.95.16.21 హెక్టార్లకు గాను 34,889 మంది రైతుల ఖాతాలలో రూ. 35,57 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి వర్చువల్ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 2023 ఖరీఫ్‌లో వర్షాభావం వల్ల 15.946.36 హెక్టార్లలో పంటలు నష్టపోయిన 29026 మంది రైతన్నలకు రూ. 26.37 కోట్లు డిసెంబరులో మిచాంగ్ తుఫాను వల్ల 356984 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యానవన పంటలు నష్టపోయిన 5863 మంది రైతులకు రూ.. 920 కోట్లు నష్టపరి హారాన్ని ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందన్నారు. అన్నదాతలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో విత్తు నుండి విత్తనం వరకు ప్రతి దశలో రైతులకు సహాయ సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ బలోపేతం చేయడానికి వ్యవసాయ, అనుబంధ శాఖల సేవలను అందుబాటులో ఉండే విధంగా రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్తీ లేని నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగు మందులు, ఈ-క్రాస్ బుకింగ్ ద్వారా పంటల భీమా వడ్డీలేని రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ మొదలగు సేవలను అందిస్తూ ప్రభుత్వం అన్నదాతకు అన్ని విధాలా అండగా నిలబడుతుందని చెప్పారు. ప్రకృతి విపత్తుల వలన నష్టపోయిన రైతున్నలకు సత్వర ఉపశమనం కలిగించడానికి సీజన్ ముగిసేలోగా క్రమం తప్పకుండా ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఇన్‌ఫుట్ సబ్సిడీ పరిహారం రూ. 35,57 కోట్ల మెగా చెక్కును రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి చంద్ర నాయక్, ఏడిఎ సువర్ణలక్ష్మి, ఉద్యానశాఖ అధికారి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం

### ప్రజా ఆశీర్వాద యాత్రలో యువనేత రితేష్‌రెడ్డి

**బద్వేలు, మార్చి 06 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ద్వారా అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం యువనేత రితేష్, అభ్యర్థి బొజ్జా రోశన్న అన్నారు. పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డు నాగులకట్ట చెరువు ఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభించారు. మార్కెట్‌వీధి, ఎగువ బ్రాహ్మణ వీధి, అబ్బరాతి వీధి, పాత పోస్టాఫీసు వీధి, అమ్మవారిశాల వీధి, మెయిన్ బజార్ల మీదుగా ఈ యాత్రను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని ఏ ప్రభుత్వం చేపట్టని మేనిఫెస్టును టీడీపీ విడుదల చేసిందని దీని ద్వారా ఎంతోమంది పేదలకు లబ్ధిచేకూరు తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని నిలువుదోపిడికి పాల్పడిందని, ఎక్కడే గాని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. నియోజక వర్గంలో ఉప ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఒక్క హామీని కూడా నెరవేర్చలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఎంత అభివృద్ధి చేశారో ప్రతి ఒక్కరికీ తెలుసునని అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల నుంచి తెలుగుదేశానికి ఆశీర్వాదం రోజురోజుకు పెరుగుతుందన్నారు. వైసీపీలో విసిగి ప్రభుత్వ తీరుతో అసంతృప్తితో ఉన్న అనేక మంది టీడీపీలో చేరుతున్నారన్నారు. మళ్లీ టీడీపీకి బద్వేలులో పూర్వ వైభవం వస్తుందని, ఈసారి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నరసింహనాయుడు, వెంగళరెడ్డి, గురురాజ, సింగసాని విజయ్‌కుమార్, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, కంబాల బుజ్జి, గనమంతు రాజేష్, శింగరయ్య, లక్ష్మిదేవి, సురేంద్రకుమార్, కొంకుల రమణ పాల్గొన్నారు.

# దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జెసి ఫర్మన్ అహ్మద్‌ఖాన్

**రాయచోటి, మార్చి 6, ప్రభాత వార్త :**



దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో రాయచోటి నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీ ట్రై సైకిల్‌లను, వినికిడి యంత్రాలను జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నమయ్య జిల్లాలో రెండు విడుతలుగా దివ్యాంగులకు వారికి అవసరమైన పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అలిమ్ కో సంస్థతో మాట్లాడి అర్హత ఉన్న వారందరికీ పరికరాలు ఇప్పించడం గర్వించదగ్గ విషయమన్నారు. కాళ్లు లేని వారికి, మాటలు వినపడని వారికి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ ఉంటే మనస్సుకు ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ప్రభుత్వం మానవత్వంతో ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేడు రాయచోటి నియోజకవర్గంలో 613 మంది విభిన్న ప్రతిభావంతులకు 1.03.97.155 విలువ చేసే పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం విలువైన పరికరాలు ఉచితంగా అందజేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత ఉన్న వారు ఎవరైనా మిగిలి ఉంటే వారందరికీ అర్హత మేరకు పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, జడ్పిటిసి వెంకటేశ్వరరెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# రాజధాని తరలింపు నిర్ణయం వైకాపాకు మరణశాసనం

### కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె, మార్చి 6, ప్రభాతవార్త**

రాష్ట్ర రాజధానిని అమరావతి నుండి విశాఖకు తరలించాలని ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న ప్రయత్నం వైఎస్ఆర్‌సీపీకి మరణ శాసనం అని, ఇది ఒక తుగ్లక్ చర్య అని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర రాజధానిని రాష్ట్రం నడిబొడ్డులో ఉన్న అమరావతి నుండి విశాఖపట్టణానికి తరలించాలన్న జగన్ నిర్ణయాన్ని ఏ ప్రాంతం వాళ్లు కూడా హర్షించడం లేదని తులసిరెడ్డి అన్నారు. రాజధాని విశాఖకు వస్తే ప్రశాంతమైన ఉత్తరాంధ్ర అశాంతిమయం, మాఫియామయ అవుతుందని ఉత్తరాంధ్ర ప్రజలు భయపడిపోతున్నారన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయవద్దని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేయమని, విశాఖ మెట్రో, రైల్వేజోన్ ఏర్పాటు చేయమని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని తరలింపు నిర్ణయం వైకాపాకు రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో మరణ శాసనం అవుతుందన్నారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అదే అమరావతి అన్నారు. ఇది కాంగ్రెస్ విదానం.. నినాదమని తులసిరెడ్డి పునరుద్ఘాటించారు.







# భక్తుల కల్పవల్లి.... అనంతపురం గంగమ్మ తల్లీ





**లక్కిరెడ్డిపల్లె,మార్చి6, ప్రభాతవార్త:**

అమ్మలగన్న అమ్మ ఇంటి ఇలవేల్పు మమ్మేలు మా తల్లి కరుణించుమ్మా.. పిల్లా బిడ్డల కరుణించు కాపాడమ్మా.... వరబడిన వారికి వడి నింపమ్మా తల్లీ.. కోంగు బ ంగారమై నిలవాలమ్మా. కరుణించి కాపాడమ్మా శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లీ అంటూ వేనోళ్ల కోనియాడుతూ గంగమ్మ తల్లీకి భక్తులు అమ్మవారికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని ప్రతి ఏడాది లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గొల్లపల్లే లో చేల్లు వంసియులు ఇ ంటి లో కొలువై వున్న గంగమ్మ అమ్మవారు గంగమ్మ జాతర రాయలసీమకే తలమానికంగా పేర్కొన వచ్చు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గంగమ్మ జాతర రాయలసీమ జిల్లాలలోనే ప్రత్యేకతను సంతరించుకొవడాన్ని ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. బ్రిటిష్ హయంలోనే జాతరకు వేల సంఖ్యలో ప్రజలు వచ్చేవారు దీనిని దృష్టిలో ఉంచుకోని అప్పట్లోనే బారి బందోబస్తును ఏర్పాటు చేసి వారిని కడప గెజిట్‌లో పోందుపరచారు. జాతరకు జిల్లా నుండే కాకుండా రాయలసీమలోని జిల్లాలైన అనంతపురం. కర్నూలు,చిత్తురు,నెల్లురు, ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తుంటారు. నిండు తిరుణాల రోజు ముందు రాత్రి కుర్నూతల గ్రామంలోని చాగలగుట్టపల్లెలో గంగమ్మకు మొదటగా పూజలు నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి గంగమ్మను ఊరేగింపుగా 10 కిలోమీటర్ల దూరంలోని అనంత పురం గ్రామంలోని గంగమ్మ ఆలయానికి ఉదయం లోపల తీసుకు వస్తారు. గంగమ్మ రాకతో అనంతపురం గ్రామంలో జాతర సంబరాలు మొదలవుతాయి. భక్తులు నిండు తిరుణాల రోజు రాత్రి తెల్లవారె వరకు అమ్మవారికి పూజలు జరుపుతుంటారు. మరుసటి మైలు తిరుణాల రోజున ఉదయం జాతరలో అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగిస్తారు. అదే రోజు రాత్రి గంగమ్మ కుర్నూతల గ్రామం చాగలగుట్టపల్లెకు తిరుగు ప్రయాణం కావడంతో జాతర ముగిసినట్లు అవుతుంది. పధ్రానంగా కల్లుస్యాంగం పధ్రానమైంది. గౌడ (ఈడీగ) సామాజిక వర్గానికి చెందిన వారు కల్లు తీసుకొచ్చి అమ్మవారికి శాంతి చేస్తారు.

**గంగమ్మ జాతర చరిత్రలోకి వెళితే.....**

అన్నమయ్య రాయచోటి నియోజక వర్గంలోని లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామానికి పూర్వం అ ందే అనం తపురం జిల్లా నుంచి ఎడ్లబండ్లలో గోనే సంచుల విక్రయించే వ్యాపారులు లక్కి రెడ్డి పల్లె మండలానికి వచ్చారంట వారితో పాటూ గంగమ్మ తల్లి బండిలో వచ్చి నట్లు పెద్దలు చెబుతారు వారు పలు గ్రామాలు తిరిగి ఓ (గంగమ్మ జాతర) స్థలా నికి చెరుకుంటారట.అక్కడే ఉన్న పోలం కంచె వద్ద అమ్మవారు నిలచిపోయారని ప్రతీక. అంటారు తిమ్మిరెడ్డి ఉత్తా రెడ్డి తన పొలానికి క ంప తొడుగులు కొట్టించాడు. కొంత కాలం తరువాత రెడ్డి తన పొలంలోని కంప తొడుగులను తోలమని కూలీలను పంపారు. కూలీలు కంప తొడుగులను తోలుతున్నారు. అన్ని తోడుగులు తోలగా ఒక తోడుగు మాత్రం నిలిచిపోయింది. ఆ తోడుగును కూలీలు ఎంత లాగినా కదలలేదు. చివరకు మోకులు కట్టి తోడుగును లాగినా కూడా కదలలేదు. దీంతో దిక్కుతోచని కూలీలు విషయాన్ని పొలం యజమాని ఉత్తా రెడ్డికి తెలిపారు. దీంతో ఆయన ఒక కాడి ఎద్దులను తొడుగుకు కట్టించి లాగినప్ప టికి ప్రయోజనం లేకపోయింది. చివరకు 10 గాండ్ల ఎద్దులను కట్టి లాగినప్పటికి తోడుగు కదలలేదు. విధిలేని పరిస్థితిలో రైతు తోడుగును అలాగే వదిలేశాడు. కొంత కాలం తరువాత ఆ ప్రాంతంలో మేకలు మేపుతున్న బాలిక ముందు గంగమ్మ దేవత ప్రత్యక్షమై కంప తోడుగు వున్న ప్రాంతంలో తనకు గుడిని కట్టించి పూజారిని నియమించి ప్రతి ఏడాదికి తనకు జాతరను జరిపించాలని చెప్పి అదృశ్యమైనట్లు పెద్దలు చెబుతుంటారు. బాలిక ద్వారా విషయం తెలుసు కున్న గ్రామస్థులు కంప తొడుగులు వున్న ప్రాంతంలో బండ రాళ్ళను గుడి ఆకారంలో అమర్చి పూజలు ప్రారంభించారు. అప్పటి నుండి వరుసగా ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం ముగిసిన రెండు రోజుల అనంతరం జాతరను నిర్వ హిస్తూ రావడం అనవాయితీగా మారింది. జాతరలో వందలాది టెంకాయ బండ్లు, చాందినీ బండ్లు, తిడి మాను, కుంకుమబండ్లు అమ్మవారి చుట్టు ప్రదక్షిణలు చేయడం భక్తులను కనువిందు కలిగిస్తుంది. నిండు తిరుణాల రోజున జరిగే సంబరాలను ప్రత్యక్షంగా తిలకించే వారికి అందులో మజా తెలుస్తుంది. ముఖ్యంగా భక్తుల కొలాటాలు, చెక్కభజనలు, హరికథలు, బుర్రకథలు జాతర మారుమ్రోగుతుంది. మొత్తం మీద ఎంతో పురాతన చరిత్ర కలిగిన అనంతపురం గంగమ్మ జాతర సీమలో జరిగే గంగ జాతరలో అన్నింటిలో కంటే గొప్పదిగా చెప్పుకొవచ్చు.



**- జాతరకు చేరుకొవడానికి మార్గాలు:**



కడప, చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం సమీపం లోని చిట్లూరు పడమర వైపు రోడ్డు నుంచి జాతరకు చేరుకొవచ్చు. లక్కిరెడ్డిపల్లె, రాయచోటి మార్గంలో కుర్నూతల క్రాస్ మర్రిచెట్టు వద్దవున్న తూర్పు వైపు నుండి జాతరకు చేరుకొవచ్చు. లక్కిరెడ్డి పల్లెలోని రామపురం రోడ్డు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణం ఎదురుగా వున్న రోడ్డు నుంచి గద్దగుడ్ల రాచపల్లె, ఈడిగపల్లె, చౌటపల్లె మార్గాల ద్వారా కూడా చేరవచ్చు.

# అధికారంలోకి రానున్నది టిడిపి ప్రభుత్వమే

## టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డి



మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తంబళ్ళపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని కురబలకోట మండలం మట్లివారిపల్లె, ముదివేడు, పిచ్చలవాండ్లపల్లె గ్రామాల్లో ఆయన విజయసంకల్ప ప్రచారయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా కార్యకర్తలు, నాయకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. ప్రజలు వైకాపా ప్రభుత్వ విధానాలతో విసిగిపోయారన్నారు. కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. గ్రామాల్లో బాబుష్యూరిటి, భవిష్యత్తుకు గ్యారెంటి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాల్లో టిడిపి అభ్యర్థి ప్రచార యాత్రకు మహిళలు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. ప్రతిగ్రామంలోనూ ఆయనకు హారతులు ఇచ్చి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ బీసినేత సురేంద్రయాదవ్, మండల కన్వీనర్ వైజి.సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర, నాయకులు ఓటికొండ రెడ్డిశేఖర్, డిఆర్ వెంకటరమణారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ఆంజినేయరెడ్డి, మొరుసుకాపు నాయకులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్‌లో 14వ వార్షికోత్సవం




మదనపల్లెక్రైం, మార్చి 6 ప్రభాతవార్త :

పట్టణంలోని భాష్యం పబ్లిక్‌స్కూల్‌లో బుధవారం 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. భాష్యం జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మన్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కూల్ స్థాపించి 14ఏళ్ళు పూర్తియ్యిందని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. అనంతరం చిన్నారులు నృత్య పోటీలు పలువురిని అలరింపచేశాయి.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షాబీర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నాటక అక్రమ మద్యం తెస్తున్న వ్యక్తి అరెస్టు

మదనపల్లెక్రైం, మార్చి 6 ప్రభాతవార్త




కర్నాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని మదనపల్లె తాలూకా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుడు అరెస్టుకు సంబంధించిన ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని పోతబోలు పంచాయితీ, పెద్ద ఉప్పరపల్లెకు చెందిన వెంకటరమణ(68) కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా బస్సులో మదపల్లెకు టెట్రాప్యాకెట్లు 15తీసుకొని వస్తుండగా చీకలబైలు చెక్‌పోస్టు వద్ద తనిఖీలో నిందితున్ని సోదాచేయగా మద్యం ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

# భార్యపై దాడి చేసిన భర్త

మదనపల్లెక్రైం, మార్చి 6 ప్రభాతవార్త :



మద్యంసేవించి భర్త మద్యం మత్తులో భార్యపై దాడిచేసి చేతులు విరిచేసిన విషాదకర సంఘటన బుధవారం మదనపల్లెలో చోటు చేసుకొంది. బాధితురాలి కథనం మేరకు వివరాలిలావున్నాయి, మదనపల్లె రూరల్ మండలం వేంపల్లిలో నివాసమున్న మదన్ మోహన్ మద్యంకు బానిస అయ్యాడు. బుధవారం మద్యం సేవించడానికి డబ్బులు కావాలని భార్య అనుష(30)తో ఘర్షన పడ్డాడు. భార్య డబ్బులు ఇవ్వకపోవడంతో కర్రతో ఆమెను విచక్షణరహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. గమనించిన కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ఈదాడిలో ఆమెకు రెండు చేతులు విరగడంతో పాటు తీవ్ర రక్తస్రావం అయి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. విషయం తెలుసుకొన్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్థోపెడిక్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ

వేంపల్లె, మార్చి 6, ప్రభాతవార్త ః




వేంపల్లెలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఏనుగ బ్రహ్మ మహేశ్వర్‌రెడ్డి ఎముకల, కీళ్ల శస్త్ర చికిత్స విభాగంలో మాస్టర్స్ డిగ్రీ సాధించినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్, బోపాల్ నుండి ఆయన పట్టా పొందినట్లు తెలిపారు.

# జాతర కలసి కట్టుగా జాతర జరుపురోవాలి

## మద్యం అమ్మితే జైలుకే : ఎస్ఐ చంద్రమోహన్



వీరబల్లి, మార్చి06,ప్రభాత వార్త :

ప్రజలందరూ కలసి జాతరను కలిసి కట్టుగా జరుపుకోవాలని ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ వడ్డెపల్లె లో శనివారం జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాతర ప్రజలందరూ కలసి కట్టుగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. జాతర భక్తిగా జరుపుకోవాలన్నారు. అశ్లీల నృత్యాలకు తావులేకుండా చూసుకోవాలని జాతర కమిటీకి సూచించారు. అలాగే ఎక్కడా కూడా మద్యం అమ్మలు జరిపినా వారిని జైలుకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి తిరుణాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

పీలేరు, మార్చి 06ప్రభాతవార్తః

మాఘమాసం సందర్భంగా తలకోనలో వెలసిన శ్రీసిద్దేశ్వరస్వామి మహాశివరాత్రి తిరుణాల సందర్భంగా పీలేరు డిపో నుంచి తలకోనకు ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం నడుపుతున్నట్లు డీఎం బండ్లకుమార్ తెలిపారు. పీలేరు- తలకోన 20 బస్సులు, భాకరాపేట - తలకోన 4 బస్సులు బోడేవాండ్లపల్లె- తలకోన 4 బస్సులు, బసన్నగారిపల్లె- తలకోన 3 బస్సులు 9వ తేదీన శనివారం కలకడ నుంచి ఝరికోనకు 15 బస్సులు నడుపుచున్నట్లు డీఎం తెలిపారు. కావున భక్తులందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి దైవకపకు పాత్రుకాగలరని కోరారు.

# మహాశివరాత్రి సంధ్బంగా శివాలయంలో ధ్వజారోహణ కార్యక్రమం

పీలేరు, మార్చి 06ప్రభాతవార్తః



మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం బ్రాహ్మణ వీధిలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు విరూపాక్షం కుమారస్వామి తరఫున నేను మీకు ఆహ్వానం పలుకుతున్నారు. ఉత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ద్వజస్తంభంపై బావుటాను ఎగురవేయడాన్ని ధ్వజారోహణం అంటారు. చాలాప్రాశస్తం పురాతన చరిత్ర కలిగిన ఆలయాల్లోనే ఈసాంప్రదాయం ఉన్నది. మన పరిసరాల్లో ద్వజారోహణ సాంప్రదాయం ఉన్న ఆలయం శివాలయం మాత్రమే కావును అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివుని కపాకటాక్షములు పొందుతారు.

# పేదవాడి చెవుడు మెషిన్ కోనుగోలుకు మోనికరెడ్డి విరాళం

రాజుపాళెం,మార్చి6,ప్రభాతవార్త.



మండల పరిదిలోని ఉప్పలపాడు గ్రామంలో బుదవారం పుల్లయ్య అనే చెవుడు వ్యక్తి ఇబ్బందిని గుర్తించిన టిడిపి నాయకులు జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య మోనిక,సోదరి హరితలు చెవుడు మిషణ్ కోనుగోలుకు రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. దాంతో ఆయన కుటుంబసభ్యులు సంతోషంతో వారికి పూలమాలతో సత్కరించారు.మండల పరిధిలోని దద్దనాల.ఇడమడక గ్రామలలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటువేయాలని చంద్రబాబు పాలనలో పేదలందరికి న్యాయం జరుగుతుందని,ఎమ్మెల్యేగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టితో గెలిపించాలని ప్రజలను కలిసి మోనిక,హరితలు కోరారు. ఈకార్యక్రమంలో నాగరాజు,తాటిశ్రీను, శ్రీనివాసులరెడ్డి,చంద్రశేఖరరెడ్డి,విశ్వనాథరెడ్డి దస్తగిరి,మల్లికార్జునరెడ్డి,నారాయణరెడ్డి,రామసుబ్బారెడ్డి,శ్రీరాములు,ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో మేలు జరిగింటే ఫ్యాన్‌కు ఓటు వేసియండి

రాజుపాళెం, మార్చి 6, ప్రభాతవార్త.



జగనన్న పరిపాలనలో మీకు మీకుటుంబంనకు మేలు జరిగింటే మళ్ళీ జగనన్న పాలనే కావాలని ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించి పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపుదామని ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో బుదవారం వైసిపి నాయకులు ముడియం గౌతంరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి,యువనాయకులు రాఘవేంద్రారెడ్డిలు ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ,సమస్యలను పరిష్కరించుతామని హామి ఇస్తూ వైసిపి కి ఓటు వేసి రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించటంతో పాటు జగనన్నను మళ్ళీసియంగా చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో వెలవలి నారాయణరెడ్డి,రాజారాంరెడ్డి,వెంకటసుబ్బారెడ్డి,సూర్యనారాయణరెడ్డి,రాజశేఖరరెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,వెంకటరెడ్డి,బలరామిరెడ్డి, శివశంకరరెడ్డి, రఘురాముడు, నరశింహ్మరెడ్డి, భాస్కరరెడ్డి,సుబ్బరాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 300 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



గోపవరం,మార్చి 6 ప్రభాతవార్త;

మండలంలో బుదవారం తెలుగు దేశం పార్టీలోకి 300 కుటుంబాలు చేరాయి. బద్వేలు యువ నేత రితీష్‌రెడ్డి, ప్రధాన టిడిపి నాయకులు ప్రసాద్‌రెడ్డి,ల ఆద్వర్యంలో ఈ చేరికలు జరిగాయి,వీరంతా వైఎస్ఆర్సీపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి జయరామిరెడ్డి, ఎంపిపి ధనలక్ష్మీ, ఉప మండల ఆద్యక్షులు రామ్మోహన్‌రెడ్డి,ఆ పార్టీ మండల అద్యక్షులు సుదాకర్ రెడ్డి, కాలువపల్లె సర్పంచ్ శ్రీను,నాయకులు కొండయ్య ఎల్లారెడ్డి బాలచెన్నయ్య లగ్గారమణయ్య బాగ్యమ్మ శంకర్‌రెడ్డి వెంకటరెడ్డి దేశాయి పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి సమస్యపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించాలి

## ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, మార్చి 06:

వేసివిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్యపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యను ఉన్న గ్రామాలను గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చొరవ చూపాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఏర్పాటుచేసిన మండల సమావేశానికి జడ్పిటిసి రమాదేవి,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నపు విశ్వనాధరెడ్డి లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శాఖల వారీగా సమస్యలపై ఆరా తీశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 కు సంబందించి 300 ఎకరాలు మామిడి మొక్కలు నాటుకోవడానికి మండల ప్లాన్ ను సిద్ధం చేసినట్లు సభ్యులకు తెలియజేశారు.రూ.1 కోటి 95 లక్షలు ఇన్పుట్ సబ్సిడీ నీ లక్కిరెడ్డిపల్లి మండల రైతులకు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,ఎంపీపీ సుదర్శన్ రెడ్డి చొరవే అని అన్నారు.లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ డివిజన్ పరిధిలో దాదాపు ఏడు కోట్లు ఇన్పుట్ సబ్సిడీ రావడం శ్రీకాంత్ రెడ్డికి,సుదర్శన్ రెడ్డికి మనమందరం ఋణపడి ఉండాలని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ జాతరిక వచ్చే భక్తులకు వైద్య సేవలు అందించాలని సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి వైద్యులకు సూచించారు.కార్యక్రమంలో తాసిల్దార్ రంగస్వామి ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవి రాజు,మండల ఉపాధ్యక్షులు రౌతు నాగలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి,ఉదయగారా ఎలమ్మ,కోదండ శ్రీలత,రామానుబ్బమ్మ,లక్ష్మీనారాయణ, జగన్మోహన్‌రెడ్డి, సర్పంచులు వెంకనారాయణ రెడ్డి గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, నాగిరెడ్డి,బాబు,పిఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ కిషోర్,ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి,ఫారెస్ట్ రేంజ్ అధికారి స్ఫూర్తి,ఎంఈఓలు చక్రేనాయక్, వెంకటసుబ్బయ్య,వ్యవసాయ అధికారి రమేష్ బాబు రావు,ట్రాన్స్కో ఏ ఈ రంగనాథ్ ఉద్యాన శాఖ అధికారి నాగమణి,హౌసింగ్ ఏ.ఈ జనార్దన్ ఏ.పి.వో నిరంజన్, కోనంపేట,దేవలంపల్లె పి.హెచ్సి వైద్యులు సిద్దయ్య,సుమలత,వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ దేవత ఆలయ చైర్మన్‌గా మురికి నాటి రెడ్డయ్య నియమాకం

లక్కిరెడ్డిపల్లె మార్చి 06:

శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయ చైర్మన్‌గా మురికి నాటి రెడ్డయ్యను నియమిస్తూ ప్రభుత్వం నుండి బుదవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ నెల 10 నుండి 12 వరకు మూడు రోజుల పాటు రాయాలసీమలోనే అత్యంత వైభవంగా జరగనున్న గంగజాతర సందర్భంగా నూతన చైర్మన్ గా రెడ్డయ్యను నియమించినట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీందర్ రాజు తెలిపారు.తన నియమానికి సహకరించిన పెద్దలు దేవదాయ శాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి,అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,జెడ్పీటీసీ రమాదేవి,మాజీ ఎంపిపి రెడ్డయ్య,ఉప మండల అధ్యక్షులు రామయ్య సమరసింహారెడ్డి కళ్యాణి ప్రభాఖర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,ఉప మండల అధ్యక్షుడు సమరసింహారెడ్డిల సహకారంతో జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేదుకు కృషి చేస్తానని అన్నారు.జాతర విజయవంతం కావడానికి దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు భక్తులకు సులభ దర్శనం కల్పించండి

## శివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో సీఐ మోహన్‌రెడ్డి

పీలేరు, మార్చి 06 ప్రభాతవార్తః



పట్టణంలో 8,9 తేదీలలో జరిగే శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని తలపుల గ్రామంలో వెలసిన గుండాల మల్లయ్య ఆలయాన్ని పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులుతో కలిసి శివరాత్రి ఉత్సవాల సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సులభమైన దర్శనం కల్పించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. భక్తి శ్రద్ధలతో మొక్కుబడులు తీర్చుకునే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వాహనాలు పార్కింగ్ స్థలం వగైరా పరిశీలించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామని ఆలయ ఆవరణ చుట్టుపక్కల ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ హేమకుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలికల గురుకులంలో అడ్మిషన్లుకు దరఖాస్తులు ఆహ్వానం

పీలేరు, మార్చి 06 ప్రభాతవార్తః

వాల్మీకిపురంలోని ప్రభుత్వ బాలికల గురుకుల విద్యాలయంలో 2024-25 సంవత్సరాల విద్యా సంవత్సరానికి అడ్మిషన్లుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ విద్యాలయ ప్రిన్సిపాల్ నవమల్లిక తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యాలయంలో 85 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీలకు, కేటాయించినట్లు తెలిపారు. ఐదవ తరగతి లో 80 సీట్లుకు 6,7,8 తరగతులలోని ఖాళీ సీట్లును భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. అర్హులైన అభ్యర్థులుఈనెలాఖరు లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పత్తాలేని ఫాగింగ్... పేరుకుపోతున్న వ్యర్థాలు ...ఎరుగుతున్న దోమలు

– పగలు, రాత్రి తేడాలేకుండా కుడుతున్న దోమలు – దోమకాటుతో రోగాలపాలవుతున్న ప్రజలు – పట్టణంలో ఫాగింగ్‌కు మంగళం

మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :

చిన్న దోమ...పట్టణ వాసులకు ముచ్చెమటలు పటిస్తోంది. వందలాది మందిని అసుపత్రుల పాలు చేస్తోంది. పగలు మాత్రమే కుట్టే ఈ దోమ..ఇప్పుడు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కుడుతోంది. దీంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ బారినపడి అనారోగ్యం పాలవుతున్నారు. దోమకాటుతో మంచానపట్టే వారి సంఖ్య పెరుగుతోంది. పట్టణంలో సంబంధిత అధికారులు పాగింగ్ చేపట్టకపోవడం, బస్తీమే సవాల్ అన్నట్లు దోమలు రివ్వున తిరుగుతూ కాటేస్తున్నాయి. క్రమం తప్పకుండా చేపట్టవలసిన ఫాగింగ్ విధానాన్ని మున్సిపల్ అధికారులు, రూరల్ మండలాల్లో పంచాయతీ అధికారులు పట్టించుకోవం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఫాగింగ్, యాంటీలార్వా అపరేషన్ కోసం రసాయనాల వినియోగం, సిబ్బంది వేతనాలు ఖర్చు పెరుగుతున్నట్లే దోమలూ అధికమవుతున్నాయి. ఫిర్యాదు చేస్తే తప్ప ఫాగింగ్ చేసే అలవాటు ఇక్కడి అధికారులకు లేదు. అదికూడా ఫిర్యాదు చేసినప్పుడు ఒక్కసారి ఫాగింగ్ చేసి సరిపెట్టుకొంటున్నారు. పట్టణంలోని చంద్రాకాలనీ, అయోధ్యనగర్, సిరికల్చర్‌కాలనీ, జగన్‌కాలనీ, రింగ్‌రోడ్డు, నీరుగట్టువారిపల్లెలోని మాయాబజార్, గజ్జలకుంట, మురికివాడలు, చలపతిరావుకాలనీ, కోమిటివానిచెరువు, ప్యారానగర్, ఎంఎస్ఆర్ థియేటర్, అప్పారావుతోట, అప్పారావువీధి, త్యాగరాజవీధి, నెహ్రూనగర్, చిత్తూరు బస్టాండు, మోతీనగర్, బసినికొండ, మదుసూధన థియేటర్ వద్ద దేవళం వీధి ఎక్సటెన్షన్ వంటి ప్రదేశాల్లో దోమల బెడద అధికంగా ఉన్నట్లు అధికారులు గుర్తించినా ఫాగింగ్ చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. ప్రాణం తీసే టైగర్ దోమ నగరంలో విజృంభిస్తున్నాయి. నివారణ చర్యల్లో వైఫల్యం, ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు మొద్దునిద్ర వహిస్తుండడంతో జ్వర పీడితలు అధికమయ్యే ప్రమాదం ఉంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖల నియంత్రణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయి. దీంతో కంటికి కనిపించని దోమ



పట్టణ ప్రజలకు చుక్కలు చూపుతోంది. పగలు దోమ పగలు అధికంగా కుట్టే ఈ దోమ, రాత్రి కూడా దాని ప్రతాప్నా ప్రజలపై చూపిస్తోంది. మున్సిపల్ అధికారులు స్లమ్ ఏరియాల్లో వారంలో క్రమం తప్పకుండా రెండు పర్యాయాలు యాంటీ లార్వా ఆపరేషన్ చేస్తే దోమల వృద్ధి తగ్గుతుంది. దోమలు గుడ్లు పెట్టిన 8రోజులు తరువాత పిల్ల దోమ బయటకు వస్తాయి. ఆలోపు యాంటి లార్వా ఆపరేషన్ చేస్తేనే దోమల ఉత్పత్తిని నివారించగలం రోడ్లపై నిలిచేనీరు, కాలువల్లో నిలిచే నీరు, గుంతలు, సంపుల్లో నిలిచే నీరు ఇంటి పరిసరాల్లోని పూలకుండీలు, పాత బకెట్లలో, కూలర్లలో ఉండే నీటితో దోమలు వృద్ధి చెందుతాయి. అతి తక్కువ సమయంలో ఒక్కో దోమ 3సార్లు 100గుడ్లను పెడుతోంది. ఈ టైగర్ దోమ నీరు ఎక్కువుగా ఉన్నచోటే గుడ్లను పెట్టి సంతానాన్ని వృది చేసుకుంటుంది. ఏది ఏమైనప్పటికి అధికారులు ఫాగింగ్ చేస్తే ఇలాంటి దోమలు వృద్ది చెందకుండా ఉంటాయని ప్రజలు ఆశిస్తున్నారు.

# అట్టహాసంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



సిద్ధవటం మార్చి 06,ప్రభాతవార్త:

రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బత్యాల చెంగలరాయుడు క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన మొదటి విజేతకు 50000 రెండవ బహుమతి మండల టిడిపి నాయకుడు కాడే చెంచయ్య నాయుడు 30000 ప్రైజ్ మనీ అందజేశారు సిద్ధవటం మండల టిడిపి శ్రేణులు హాజరై విజేతలకు బహుమతులు అందించారు.

## వార్తకు స్పందన

# విఆర్ఓ పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు

సిద్ధవటం,మార్చి 06,ప్రభాతవార్త:



రాత్రివేళ యదేచ్ఛగా ఎర్రమట్టి అక్రమ తరలింపు అనే వార్త కథనం బుధవారం వెలువడడంతో సిద్ధవటం తాసిల్దారు మురాషా వలి స్పందించి వీఆర్వోను సిద్ధవటం పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేయమని ఆదేశించడంతో సదరు విఆర్ఓ రాత్రి సమయంలో ఎర్ర మట్టిని తరలించిన వాహనాలను కనుగొనమని మళ్లీ ఎర్ర మట్టి తరలింపు ప్రక్రియ జరగకుండా ఉందేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగినది.

# మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

మైదుకూరుమార్చి 06:

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం 07-03-24 వ తేదిన ఉదయం 10 గంటలకు జరుగు సమావేశంలో తాగునీరు పారిశుద్ధ్యం, వ్యవసాయం, రెవెన్యూ, గృహ నిర్మాణము,పంచాయతీ రాజ్,వైద్య,ఆరోగ్య,ప్రథమిక విద్య,విద్యుత్ సరఫరా,గ్రామీణ ఉపాధి హామీ పథకం,పండ్ల తోట పెంపకం,పశు సంవర్ధక శాఖ,స్త్రీ శిశు సంక్షేమ,కేసి కెనాల్ నీటి సరఫరా, వెలుగు పనులు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, నీటిపారుదల (ఇరిగేషన్), గౌరవ అధ్యక్షులు వారి అనుమతితో ఇతర అంశములపై సమీక్ష సమావేశం ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు అందరూ తమ తమ శాఖకు సంబంధించిన వివరములతో తప్పనిసరిగా హాజరు కావలెను సహేతుకమైన కారణం లేకుండా గైర్హాజరు అయిన వారిపై తగు క్రమశిక్షణ చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదించబడును అని తెలిపారు.

# సోమేశ్వరస్వామి ఆలయ కమిటి చేర్మేన్ ప్రమాణస్వీకారం

రాజుపాళెం, మార్చి6, ప్రభాతవార్త.



మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలోని సోమేశ్వరస్వామి ఆలయ నూతన కమిటి చేర్మేన్‌గా ముక్కర్ల నరశింహ్మారెడ్డి బుదవారం సోమేశ్వరస్వామి దేవాలయంలో ఇఓ రామచంద్రాచార్యులు, ఇన్స్పెక్టర్ నరశింహ్మసింగ్‌ల ఆద్వర్యంలో వైసిపి నాయకులు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి,గౌతంరెడ్డి సమక్ష ంలోఅట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈసందర్భంగా చేర్మన్ మాట్లాడుతూ ఆలయ అబివృద్ది కృషి చేస్తానని తెలిపారు.కమిటి సభ్యులుగా వెంకటరామిరెడ్డి, సునీత, రాజేశ్వరమ్మ, సురేష , వెంకటసుబ్బమ్మ, సరితలతో పాటు ఎక్స్ఆఫిసియో మెంబర్‌గా గోవిందయ్యలు ఎన్నుకొబడ్డారు.ఈకార్యక్రమంలో వెంకటసుబ్బారెడ్డి,భాస్కరరెడ్డి ఇత వైసిపి నాయకులు పాల్గోన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



వేంపల్లె, మార్చి 6, ప్రభాతవార్త ః

మాజీ ఎమ్మెల్సీ ఎస్వి సతీష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం జిల్లాలోని గౌడ సంగం డైరెక్టర్లు, సభ్యులు ఆయను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రవిశంకర్‌గౌడ్, నరసింహగౌడ్, శేషయ్యగౌడ్, సంజీవకుమార్‌గౌడ్, విజయభాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

# తెరిచి ఉన్న సచివాలయంలో కనిపించని ఉద్యోగులు

చిట్వేలి, మార్చి 6, ప్రభాతవార్త:



గ్రామ స్థాయిలో ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సచివాలయ వ్యవస్థను ఉద్యోగులు నీరు గారుస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. పూర్తి స్థాయిలో ఉద్యోగులు లేకపోయినా ఉన్న ఉద్యోగులైనా ప్రజలకు సేవలు అందించడం పోయి ఉదయం రావడం హాజరు వేయడం తమ వ్యక్తిగత పనులకు బయటకు వెళ్లిపోవడం చిట్వేలి మండలంలో సజావుగా జరుగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉద్యోగుల పట్ల అక్కడ ఉన్న అధికారులను వివరణ కోరగా తెలియదని విచారిస్తామనడం గమనార్హం. మండల వ్యాప్తంగా ఇదే తంతు కొనసాగుతోందని మండల ప్రజలు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# రైతులకు పగటిపూట విద్యుత్తు సరఫరాకు కృషి చేస్తాం

## - ఎస్ఈ కృష్ణారెడ్డి



తంబళ్లపల్లె, మార్చి 6, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని రైతుల వ్యవసాయానికి పగటిపూట విద్యుత్తు సరఫరాకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు విద్యుత్తు శాఖ తిరుపతి సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో రైతులకు పంట సాగుకు ఇస్తున్న విద్యుత్తు సరఫరాపై ఆరా తీశారు. మండలంలో పగటిపూట ఐదు గంటలు, రాత్రిపూట రెండు గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అదే విధంగా సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూస్తున్నట్లు చెప్పడంతో ఎస్ఈ ఇన్‌ఛార్జి ఏఈ శేషుతో పాటు సిబ్బందిని ప్రశంసించారు. మల్లయ్యకొండ బ్రహ్మోత్సవాలకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేయాలని సిబ్బందికి ఎస్ఈ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ యుగంధర్, డిప్యూటీ ఈఈ రుక్మానందబాబు, ఏఈ శేషుబాబు, విద్యుత్తు శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన పలువురు నాయకులు

**బద్వేలు అర్బన్ , మార్చి 06 ప్రభాతవార్త :**



వైఎస్సార్‌సీపీ నాయకులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీఎన్.ప్రసాద్, ఏసీఎన్ చానల్ చైర్మన్ రాగిమాను ప్రతాప్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. 9వ వార్డు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద బుధవారం టీడీపీ యువ నాయకులు రితేష్‌కుమార్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి రోశన్న ఆధ్వర్యంలో న్యాయవాది పీవీఎన్. ప్రసాద్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. అలాగే రాగిమాను ప్రతాప్‌కుమార్‌తో పాటు పలువురిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రంతు, వాణిజ్యవిభాగం జనరల్ సెక్రటరీ ప్రసాద్, గుర్రంపాటి వెంగళరెడ్డి, మిత్తకాయల రమణ, శింగంపల్లె శివయ్య స్వామి, సింగసాని విజయ్‌కుమార్, పెద్దిరెడ్డి చెన్న క్రిష్టారెడ్డి, మాజీ స్టేట్ డైరెక్టర్ మహబూబ్‌బాష, జహంగీర్ బాష, బచ్చు సుధాకర్, షరీఫ్, సతీష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆర్థిక స్థితిని పెంపొందించేలా పథకాలు

**ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**



**బద్వేలు అర్బన్, మార్చి 06 ప్రభాతవార్త :**

పేదల ఆర్థిక స్థితిని పెంపొందించే దిశగా వైకా పా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, ఎమ్మెల్సీ గోవిం దరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సు ధ, కుడా చైర్మన్ గురుమో హన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పోరు మామిళ్ల రోడ్డు ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించి 5వ వార్డు లో ప్రచారం నిర్వహించారు. వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు మాట్లాడుతూ గత టీడీపీప్రభుత్వంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ జన్మ భూమి కమిటీలను పసన్నం చేసుకోవాల్సి వచ్చిందన్నారు. నేడు అర్హతే ప్రమాణి కంగా వాలంటీర్ల ద్వారా ప్రజల వద్దకే పథకాలు అందుతున్నాయన్నారు. విద్య, వైద్యం రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సుధను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, సగర కార్పోరేషన్ చైర్మన్ రమణయ్య, శ్రీనయ్య, ఏపీ టూరిజం డైరెక్టర్ అల్లా బకాష్, వంకెల పెద్ద పోలిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ,వైవీయూ ఈసీ మెంబర్ కొండపల్లి సుబ్బారావు, శింగసాని శివయ్య, రాజేష్, అనిల్‌కుమార్‌రాజు, శింగనమల వెంకటేశ్వర్లు, చాపాటి సాయి, బిజ్జరం మణ, స్టేట్ డెరెక్టర్ కేశవరెడ్డి, పుత్తా శ్రీరాములు,ఎస్‌వి.సుబ్బారావు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**బద్వేలు అర్బన్, మార్చి 06 ప్రభాతవార్త :**



పట్టణంలోని సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రం నందు నూతనంగా నిర్మాణం చేపట్టిన డాక్టర్ జి.వెంకటసుబ్బయ్య, మెమోరియల్ డయాలసిస్ యూనిట్‌ను, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ బద్వేలు ప్రాంత ప్రజల సీమాంక్ హాస్పిటల్‌ను 30 పడకల నుంచి 50 పడకలుగా చేపట్టి, ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేలా కృషిచేయడం జరుగుతుందన్నారు. బద్వేలు నియోజకవర్గ స్థాయిలో కిడ్నివ్యాధితో ఇబ్బందులు పడుతూ దూర ప్రాంతాలకు వెళ్తున్న వారిని దృష్టిలో పెంచుకుని డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య పార్టీకి చేసిన సేవలు, కృషి అభినందనీయమన్నారు. పార్టీకోసం ఆయన వదిలి ప్రజాసేవలో నిలిచిన గొప్ప వ్యక్తి అన్నారు.ఆ యన జ్ఞాపకార్థంగా డాయాలసిస్‌సెంటర్‌ను ప్రారంభించి కిడ్నీ వ్యాధి గ్రస్తుల కొరకు డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ హిమాదేవి, డాక్టర్ సుబ్బారెడ్డి, మహేష్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, శీనయ్య, మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి వైస్ చైర్మన్లు సాయిక్రిష్ణ, గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం



**గాలివీడు, మార్చి 6(ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారని మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాలివీడు పెద్దూరు రైతు భరోసా కేంద్రం వద్ద మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్‌మొహిద్దీన్(ఎస్‌కే)తో కలిసి నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆసుపత్రులను ఆధునీకరించి, వైద్యసేవలను మెరుగుపరిచారని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్యసేవలను ప్రజల ముంగిటకే చేర్చారని తెలిపారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం చారిత్రాత్మకమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలకు ఆరోగ్యపరంగా 25 లక్షల వరకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా లబ్ది పొందుతారని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానికవైకాపా నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## యువత సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ చూసుకోవడం గర్వకారణం : ఎంపీపీ

**వీరబల్లి, మార్చి06, ప్రభాత వార్త :**



యువత ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్లమీద తాము నిలబడడం గర్వించదగ్గ విషయం అని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మండలంలోని దిగువరాచపల్లి పంచాయితీ కళ్లేవాండ్లపల్లె మాజీ సర్పంచ్ గుర్రయ్య కుమారుడు విశ్వనాథ్ కిరాణా షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపారాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా స్వయం ఉపాధి కల్పన కింద యువత ఇలాంటి షాపులు చేసుకుంటే అటు కుటుంబానికి ఇటు వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. షాపు అంచలంచలుగా ఎదిగి పెద్ద షాపు కావాలని దీవించారు. ఈ కార్యక్రమమంలో టెంకాయచెట్లపల్లె సురేంద్రా రెడ్డి, తాకకేశ్వర్ రెడ్డి, సహదేవ రెడ్డి, ఆదిరెడ్డి, శంకర్ రెడ్డి, జయన్న, గురయ్య, సలీం, వాసు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలింగ్‌స్టేషన్‌ల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు

**ఆర్డీఓ హరిప్రసాద్**

**మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :**



రానున్న ఎన్నికల్లో పోలింగ్ నిర్వహణకు సంబంధించి అన్ని పోలింగ్‌స్టేషన్‌ల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ హరిప్రసాద్ తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. తొలుత మార్కెట్‌యార్డులో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలను అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌర్యం కలగకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు గాలి, వెలుతురు, నీటిసౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వసతులు ఏర్పాటుకు తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా ఎన్నికల అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంట మార్కెట్‌యార్డు ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, సెక్టోరియల్ అధికారి రవి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో అర్హులందరికి లబ్ది

**వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్**

**మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో అర్హులందరికి లబ్ది చేకూరనున్నట్లు వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని మిషన్‌కాంపౌండ్ జేసిఎం పంక్షన్‌హాలు నందు రూరల్ మండలంలోని గ్రామీణ ప్రజలకు నవరత్నాల కింద మంజూరైన ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్ పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన వారందరికి నవరత్నాల పథకం కింద ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాను ఆదరించి మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. అనంతరం పట్టణంలోని 8,9వ వార్డుల్లో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, ఎంపిపి వెలుగుచంద్రారెడ్డమ్మ, సర్పంచ్‌లు ఆనందపార్థసారధి, కరుణాకర్‌రెడ్డి, శరత్‌రెడ్డి, మహేష్, కౌన్సిలర్లు బేబివెల్ చంద్రశేఖర్, ఎస్‌వి.రమణ, రాజేష్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా జగనన్న

**ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**

**పీలేరు, మార్చి 06 ప్రభాతవార్తః**



రాష్ట్రంలో అభివృద్ధికి చిరునామా రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం కలికిరి మండలం రంగనాధపురం పంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, ఆర్ఓ వాటర్ ప్లాంటులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డిలు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రభుత్వం అన్ని రకాల సేవలను ప్రజలకు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో మళ్లీ అభివద్ధి కొనసాగి ఉంటే రెండోసారి రాష్ట్రానికి జగనన్న సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాధరెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజ మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అణచివేత చంద్రబాబు హయాంలోనే

**పులివెందుల రూరల్, మార్చి 6, ప్రభాతవార్త ః**



చంద్రబాబుహయాంలోనే అన్నివర్గాల అణచివేత జరిగిందని, 600 హామీలలో ఒక్క హామీ కూడా 100శాతం నెరవేర్చలేని ఘనత చంద్రబాబుదే అని, బీసీలను అన్ని రకాలుగా అందలం ఎక్కించింది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పులివెందులలోని బీసీ నాయకులతో కలిసి ఇటీవల తెదేపా, జనసేన పార్టీలు ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌పై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విమర్శలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు చంద్రబాబు, పవన్‌లకు బీసీ సభ నిర్వహించే అర్హత లేదన్నారు. 2014లో అధికారంలోకి రావడానికి చంద్రబాబు 600పైగా హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా 100శాతం నెరవేర్చలేదన్నారు. బీసీలపై అపార ప్రేమ కురిపిస్తూ బూటకపు హామీలు ఇస్తున్నారన్నారు. చంద్రాబు మాటలను బీసీలను నమ్మే పరిస్థితిలో లేరనే పవన్ కల్యాణ్ నాది పూచీ అంటూ హామీ ఇస్తున్నారన్నారు. ఇది దేనికి సంకేతం అన్నారు. బీసీలు రాజకీయ పరంగా, విద్యాపరంగా, అన్నివిధాలా అభివృద్ధి చె ందేందుకు అన్ని అవకాశాలు కల్పించింది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న కాలంలో బీసీలందరు సంఘటితంగా వైఎస్ఆర్‌సీపీకే పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, కోఆప్షన్ దాసిర చంద్రమౌళి, వైకాపా నాయకులు సంపత్, కనక, హేమలత, ఓబులేసు, ఆదినారాయణ ఆచారి, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నియంత పాలనకు చరమగీతం పాలి

**టిడిపి జనసేన కూటమికి జై కొట్టాలి**

**సిద్ధవటం,మార్చి 06,ప్రభాతవార్త:**



జనసేన ప్రచార రథాలను ప్రరంభించిన అతికారి దానేష్ జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ జనసేన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జనసేన పార్టీ నాయకులు కొట్టే ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికార దినేష్ సిద్ధవటంలో ఘనంగా ప్రారంభించారు.ముందుగా బస్టాండ్‌లో వెలసిన శ్రీ గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరి కాయలు కొట్టి 25 ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రచారం కోసం జనసేన పార్టీ నాయకులు కొట్టే ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో 25 ప్రచార రథాలను ఏర్పాటు చేశారు. 25 ప్రచార రథాలను రాజంపేట నియోజకవర్గంలో కూడా ఉపయోగించేందుకు బుధవారం శ్రీకారం చుట్టారన్నారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత అతికారి వెంకటయ్య,రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్య రాష్ట్ర కార్యదర్శి కొట్టేసాయి,కార్పొరేటర్ కొట్టే వెంకట్రావు,సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య,వాణిజ్య రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నారై చంద్ర, ఉప సర్పంచ్ హిదాయత్,మండల అధ్యక్షులు రాజేష్ కళ్యాణ్,ముస్లిం మైనార్టీ నేత బాబి,పోలిశెట్టి శ్రీనివాసులు,ఎం నాగరాజు,ఆవుల రాజా పాల్గొన్నారు.

## భద్రకాళి సమేత వీరభద్రయా ప్రజలందరినీ చల్లగా చూడు

**– ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్‌రెడ్డి దంపతులు**

**రాయచోటి, మార్చి 6, ప్రభాత వార్త :**



దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటి వీరభద్రుని బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటి చైర్మన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, ఇఒ రమణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంత్‌రెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వీరభద్రస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు జరుగుతుండడం హర్షణీయమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమైన వీరభద్రుని బ్రహ్మోత్సవాలపై ఎమ్మెల్యే ఆరాతీశారు. దాతలు, భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురికినాటి వెంకట్రామిరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు సురేష్, నాగభూషణం, రత్నాకర్‌రెడ్డి, ప్రత్యేక కమిటీ శివచరణ్, లక్ష్మివెంకట ప్రసాద్, మున్సిపల్ ఆర్ఐ మల్లిఖార్జున, శ్యామ్ పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాల్సిన బాధ్యత వైద్యులదే

**– ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్**

**రాయచోటి, మార్చి 6, ప్రభాత వార్త :**



రాయచోటి పట్టణం ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ స్థాయికి ధీటుగా వైద్య సేవలు అందించడానికి శాసన సభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. వందపడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వందపడకల ఆసుపత్రిలో జరుగుతున్న వైద్య సేవలతో పాటు జరగబోవు వైద్య సేవలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందపడకల ఆసుపత్రిలో రోజుకు ఒపి సుమారు 1200 పైగానే జరుగుతున్నాయని, అదే విధంగా ఒపి కూడా సుమారు 1200 జరుగుతున్నాయన్నారు. గతంలో కంటే గర్బవతుల సాధారణ కాన్పుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. రక్త పరీక్షలతో పాటు ఎక్సరేలు కూడా పెరిగాయన్నారు. ఇప్పటికే ప్రజలకు పలు రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా మిగిలిన వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ కోటేశ్వరమ్మ, సీనియర్ వైద్యులు మహేశ్వర్‌రాజు, భాస్కర్‌రెడ్డిలతో పాటు ఇతర వైద్యులు వెంకటశివ, శైలేష్, అర్చనరెడ్డి, హెడ్ నర్సులు ప్రమీలమ్మ, విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ క్రిష్ణవేణి రాణి, ఆఫీస్, సూపరింటెండెంట్ గౌరి శంకర్, సీనియర్ అసిస్టెంట్ దివ్యార్జున్‌రెడ్డి హాజరైయ్యారు.

## ఓటు వజ్రాయుధం

**– అభివృద్ధి చేసే నాయకులకు ఓటేద్దాం – ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం**

**రాయచోటి, మార్చి 6, ప్రభాత వార్త :**



మనదేశంలో పౌరులకు కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం లాంటిదని, వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి చేసే నాయకులకు ఓటు హక్కు వినియోగించుకోవాలని సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఓటర్లను కోరారు. రాయచోటి పట్టణం శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో కళాజాత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను శాశ్వత పథకాలను ముఖ్యంగా ప్రజలకు అవసరమైన ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, కుంటలు చెక్‌డ్యాంలు, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ తదితర మౌళిక వసతులను కల్పించే నాయకున్ని గమనించి ఓటేయాలని ఆయన కోరారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లకి ఒకేసారి వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా అభివృద్ధి చేసే నాయకులకు పట్టం కట్టాలని సూచించారు. మందుకు, నోటుకు ఓటు అమ్ముకోకూడదని సూచించారు. అనంతరం రాజేష్ నేతృత్వంలో కళాజాత బృందం ఓటర్లను ప్రభావితం చేస్తున్న మద్యం కులం, మతం లాంటి అంశాలపై ఆటపాటలతో తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ, రోటరీ క్లబ్ మెంబర్ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాశ్రమంలో గుర్తు తెలియని బాలిక

**కాశినాయన, మార్చి 06,ప్రభాతవార్త:**



మండలంలోని ఓబుళాపురం గ్రామం సమీపంలో గల సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకనంద సేవాశ్రమంలో గుర్తు తెలియన బాలిక ఉందని వివేకనందా సేవాశ్రమంలో నిర్వహకురాలు ముత్తుముల రామ తులసి తెలిపారు. ప్రొద్దుటూరులోని బొల్లవరం నందు రోడ్లపై తిరుగుతున్న బాలికను స్థానికులు గుర్తించి వివేకనంద సేవాశ్రమానికి అప్పగించారని రామ తులసి తెలిపారు.బాలికను విచారించగా తన పేరు దుర్గ అని తమ అమ్మనాన్నల పేరు నరసింహుడు,రాణి అని ఊరు బాపట్ల అని,సరిగ్గా సామాధానం చెప్పలేకపోతుందని,బాలికను గుర్తించిన వారు కుటుంబ సభ్యులు గానీ,బంధువులు గానీ తమ ఆశ్రమానికి వచ్చి తీసుకెళ్లాలని రామతులసి తెలియచేశారు.

## పలువురు టిడిపిలో చేరిక

**రాయచోటి, మార్చి 6, ప్రభాత వార్త :8,9**



రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సక్షమంలో బుధవారం సాయంత్రం రాయచోటి పట్టణానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కోడి శ్రీనివాసు లురెడ్డి (కోడిశీన) మున్సిపల్ కౌన్సిలర్ మడితాటి సరోజమ్మ, వైసిపి సీనియర్ మైనార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాష, మాజీ కోఆప్షన్ సభ్యులు జాఫర్ అలిఖాన్, సంజీవరెడ్డితో పాటు 100 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గం పరిధిలోని మైనార్టీ సోదరులు మా కుటుంబ సభ్యులుగా అన్నదమ్ముల్లాగా మా బంధం మా తండ్రి మా అన్న అప్పటి నుంచి కొనసాగుతూ వస్తోందన్నారు. వారి కష్ట సుఖాలలో తమ కుటుం బ సభ్యులు పాలు పంచుకుంటున్నామని తమ కుటుంబానికి వారు ఎప్పుడు అండగా నిలిచారని మైనార్టీలందరికీ జీవితాంతం రుణపడి ఉంటా నన్నారు. రాయచోటిలో రాంప్రసాద్‌రెడ్డిని, రాజంపేట పార్ల మెంట్ అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యంను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత కక్ష్య తీర్చుకున్నారే తప్ప ఎవరికీ సహాయం చేయలేదన్నారు. మైనార్టీలలో ఆదరణ పెరుగుతుం దని, ఈసారి రాంప్రసాద్‌రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. కార్యక్రమంలో అలిఖాన్, గఫార్‌బాష, బియ్యం అంగళ్ల హబీబ్, మెట్ట సంజీవరెడ్డి, మాజీ కౌన్సిలర్ గంగిడిరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**– సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి**

**– విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు – ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్**



**పులివెందుల, మార్చి 6, ప్రభాతవార్త ః**

రాష్ట్రంలో వచ్చే నెలలో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపత్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘర్షణ సంఘటనలు సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. బుధవారం పులివెందుల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సభా భవనంలో నియోజకవర్గ పోలీసు అధికారులు, సిబ్బందికి రెండోదశ వర్క్‌షాప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికలకు చేపట్టాల్సిన అంశాలపైన ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి ప్రత్యేక నిగా పెట్టాలన్నారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐలు మద్దిలేటి, కొండారెడ్డి, ఎస్సైలు, సెక్టార్ పోలీసు అధికారులు, స్పెషల్ బ్రాంచి, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**బద్వేలు అర్బన్, మార్చి 06 ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపాలిటీ పరిధి 7వ వార్డు చౌడమ్మ వీధికి చెందిన జూనియర్ ఇంటర్మీడియట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న షేక్ పఠాన్ హసన్‌ఖాన్ మృతి చెందారు. వివరాలలోకెళితే ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ అధికారిగా ఉదయగిరిలో ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను పర్యవేక్షిస్తున్న డిపార్ట్‌మెంటు అధికారి పఠాన్ హసన్ ఖాన్ గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో చేర్పినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. పరీక్షా పత్రాలను పోలీసుస్టేషన్‌నుంచి పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లే సమయంలో కొంత అలసటగా ఉందని ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన వారు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, వార్డు ఇన్‌చార్జి గానుగపెంట రమేష్‌బాబు మృతుని భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చక్రాయపేట జడ్పిటీసి శివప్రసాద్ రెడ్డి**

**చక్రాయపేట,మార్చి 06,ప్రభాతవార్త:**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల ఇన్చార్జ్ కొండారెడ్డి ఆదేశాల మేరకు చక్రయాపేట మండలంలోని ఆవులోళ్లపల్లి,ఆంజనేయపురం గ్రామాలలో చక్రాయపేట మండల సమన్వయకర్త సైదాపురం ఓబుల్ రెడ్డి,జడ్పిటీసి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లోను ప్రతి గడపకు తిరుగుతూ జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఎటువంటి అవినీతి తావు లేకుండా తమకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఈ అబ్దిదారు సంతోషం వ్యక్తం చేశారు. ఇళ్లకు వస్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారు.సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్న వైయస్సార్సీని ప్రభుత్వానికి తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రజలు దీవించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి బాలకృష్ణ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి

**పులివెందుల టౌన్, మార్చి 6, ప్రభాతవార్త ః**



సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని పులివెందుల అర్బన్ సీఐ అన్నారు. పులివెందుల మున్సిపల్ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో బుధవారం సీఐ గ్రామ ప్రజలతో సమావేశం అయ్యారు. గ్రామ పెద్దలతోను, శాంతి కమిటి సభ్యులతోను, బీసీ, ఎస్సీ వర్గాల ప్రజలతో విడివిడిగా సమావేశమై భద్రతపైన ఆరా తీశారు. గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో ఎవరూ ఘర్షణలకు దిగవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, పోలీసు గ్రామ పరిశీలకుడు సురేష్, సచివాలయ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాముని ఆశీస్సులతో టికెట్ నాకే వస్తుంది : పోలిసుబ్బారెడ్డి



**ఒంటిమిట్టమార్చి 6ప్రభాతవార్త**

ఒంటిమిట్టలోని కోదండరాముని ఆశీస్సులతో రాజంపేట టిడిపి అసెంబ్లీ టికెట్ నాకే వస్తుందని రాజంపేట తెలుగుదేశం పార్టీనాయకుడు పోలి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన స్దానిక కోదండరామలయాన్ని సందర్శించారు. ఈసందర్బంగా ఆలయ అర్చకులు శ్రావన్‌కుమార్ ఆయనకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు.ఈసందర్బంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసా దాలు స్వీకరించారు. ఈసందర్బంగా ఆయన మట్లాడుతూ కోదండరాముని దయ వలన నాకు టిడిపి అసెంబ్లీ టికెట్ వస్తుందని తెలిపారు. త్వరతోపార్టీ ఆదినేత ప్రకటిస్తారన్నారు. టికెట్ వచ్చిన తరువాత తిరిగి కోదండ రాముని దర్శించుకుం టానని తెలిపారు. కార్యకర్తలకు అండగా వుంటా నన్నరు. రాష్ట్ర కల్లు గీత కార్మికులు కార్పొరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకట నరసయ్య మాట్లా దుతూ రాజంపేట టిడిపి అసెంబ్లీ టికెట్‌టిడిపి నాయకులు పోలి సుబ్బారెడ్డి వస్తుందన్నారు. పోలిసుబ్బారెడ్డి బారీ మెజారీటితో విజయం సాదిస్తారన్నరు. పోలి సుబ్బారెడ్డి తోలి సారిగా ఒంటిమిట్టకు రావడంతో ఆయనకు బారీ గజమాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వినోద్‌రెడ్డి, బాల కృష్ణ, మదు, పిడుగు శేషారెడ్డి,రాజుతోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.